# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేది: 22 జూన్, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : నిరుద్యోగుల అసంతృప్తి దృష్ట్యా పోస్టుల సంఖ్య పెంచాలని కోరుతూ...**

**ఆర్యా!**

రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించింది. ఈ క్యాలెండర్‌పై నిరుద్యోగులు నిరాశకు గురయ్యారు. మీరు గతంలో ప్రకటించిన విధంగా 6,500 కానిస్టేబుల్ పోస్టులు ఈ క్యాలెండర్‌లో లేకపోవడం, డిఎస్సీ ప్రస్తావించకపోవడం, గ్రూప్1, గ్రూప్ 2 కలిపి కేవలం 36 పోస్టులే ప్రకటించడంతో అసంతృప్తికి గురైన అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. నిరుద్యోగుల ఆవేదనను అర్థం చేసుకొని పై పోస్టులు కూడా కలిపి క్యాలెండర్ ప్రకటించాలని కోరుతున్నాము. ఇప్పటికే సచివాలయం పోస్టులు భారీ స్థాయిలో గతంలో రిక్రూట్ చేశారు. దీనిని అందరూ స్వాగతించారు. ఇప్పుడు కూడా ఆ మాదిరిగానే రాష్ట్ర వ్యాపితంగా ఇంజనీరింగ్, లైబ్రరీ సైన్సు ఇతర అన్నిరకాల పోస్టులు కలిపి 2.35లక్షలు ఖాళీగా ఉన్నట్లు ఆర్థిక శాఖ వివరాలు తెలియజేస్తున్నాయి. వీటన్నిటి కూడా క్యాలెండర్‌లో చేర్చి కొత్త క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగుల అభ్యర్థులకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి